**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్**

**సి.ఎం.ఎ సంఖ్యలు.265, 266 మరియు 267/2016**

**08 సెప్టెంబర్, 2016**

**సి.ఎం.ఎ.సంఖ్య. 265/ 2016**

**ఉమ్మడి తీర్పు:–** (గౌరవనీయలైన న్యాయమూర్తి *శ్రీ.సి.వి. నాగార్జున రెడ్డి ద్వారా వెలువడినది)*

ఎసి.లు మరియు ఎస్.టీలు కేసుల విచారణ చట్టం క్రింద ప్రత్యేక జడ్జి (పి.ఒ.ఎ)–కం అదనపు జిల్లా జడ్జి విజయనగరం (క్లుప్తంగా క్రింది కోర్టు ) ఒ.ఎస్.నెంబరు.3/2016లో ఐ.నెం.లు.57,58, మరియు 12/2016లోని తేది.08-03-2016న ఉమ్మడి ఉత్తర్వు నుండి ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు వెలువడినవి.

2 దావా పెడింగులో ఉండగా, దావా షెడ్యూల్ ఆస్తి యొక్క *భౌతిక* విలక్షణతలను మార్పు చేయుట లేక సూట్ షెడ్యూల్ ఆస్తిలో ఉన్న మామిడి చెట్లను 1 మరియు 2 ను తొలగించుట

నుండి ప్రతివాదులు నెం.9 మరియు 10 లను నిరోధించుచూ మధ్యంతర నిషేధోత్తర్వు కొరకు,

అప్పీలు దారులు ఐ.ఎ.నెం. 12/2016ను దాఖలు చేసెను. క్రింది కోర్టు ద్వారా మధ్యకాలీన మధ్యంతర *యధాస్థితి ఉత్తర్వు అనుమతించబడినది.* పేర్కొన్న ఉత్తర్వు యొక్క తొలగింపును కోరుతూ ప్రతివాదులు నెం.9 మరియు 10లు వరుసగా ఐ.ఎ.నెం.లు 57 మరియు 58/2016 దాఖలు చేసిరి. దావా షెడ్యూల్ ఆస్తిని,అందరితో పాటుగా ప్రతివాదులు నెం.లు.9 మరియు 10 లును అన్యాక్రాంతము చేయుట నుండి నిరోధించుటకు, అప్పీలు దారుడు ఐ.ఎ.నెం.11/2016ను దాఖలు చేసినప్పటికీ, ఉత్తర్వులో పరిష్కరించబడినట్లు, ఉత్తర్వు ముగింపు భాగంలో క్రింది కోర్టు పేర్కొన్న ఐ.ఏను కొట్టివేసినది, ప్రతివాదులు నెం.9 మరియు 10లకు విరుద్ధంగా ఎంత మేరకు అది దాఖలు చేయబడినది అనునది ఐ.ఎ.లో చూపబడలేదు.

3. దావా షెడ్యూలు ఆస్తులు ప్రతివాది నెం.5 యొక్క భర్త దివంగత అప్పల కొండకు చెందినదనియు, మరియు దావా దారులకు తెలియ చేయకుండా, వారి తండ్రులు మరియు సమిష్టి కుటుంబ సభ్యులు, ఎకరాలు.24.90 సెంట్లు మరియు ఎకరాలు 3.75 సెంట్ల విస్తీర్ణము గల, లాట్ నెం.1 మరియు2లు, వరుసగా సంబంధించి, ప్రతివాదులు నెం. 9 మరియు 10లతో

క్రయ వ్యవహారములు చేసుకొనెననియు అప్పీలుదారుల యొక్క వాదించబడిన కేసు.దావా పెండింగులో ఉండగా, ఆస్తులను ప్లాట్లుగా విభజించి,ప్రతివాదులు నెం.లు 9 మరియు 10 లు ఆస్తులను అమ్మి వేసినారనియు, దావాలో వారు గెల్చినట్లైతే ,డిక్రీలోని ఫలములను

అనుభవించలేరనియు, వారు కొనసాగింపుగా వాదించినారు.

4. మౌఖిక విభజన కనుగుణంగా, అంశము నెం.లు 1 మరియు 2లు, ప్రతివాదులు నెం.లు1 నుండి 8ల *వాటాకు వచ్చినది* మరియు లాట్ నెం.1లోని ఎకరాలు.24.40 సెంట్లలో ప్రతివాది నెం. 9, విలువైన ధరను చెల్లించి, రిజిష్టరైన క్రయ దస్తావేజు ద్వారా ఎకరాలు10.70 సెంట్లు కొనుగోలు చేసినని మరియు, ప్రతివాది నెం.10, కొందరు ప్రతివాదులతో, అభివృద్ధి ఒప్పందము చేసుకొనెననియు, దానితో పాటుగా క్రయము-కం-జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా, మిగతా ఎకరాలు 3.00 సెంట్ల భూమిని కొనుగోలు చేసిననియు ప్రతివాదులు నెం.లు. 9 మరియు 10 లు దాఖలు చేసిన ప్రతి ప్రమాణ పత్రములో, ఇతర విషయములతో పాటు వాదన చేసెను. లాట్ నెం.2లోని ఎకరాలు.56.25 సెంట్లలోని, ఎకరాలు. 52.14 సెంట్లు 2009 సంవత్సరంలోనే, విలువైన ధరకు, ప్రతివాది నెం.9 ద్వారా కొనుగోలు చేయబడినదనియు,

మరియు ఆస్తిని ప్లాట్లుగా విభజించిన తరువాత, 2011 సంవత్సరంలో తుది లే అవుట్ ఆమోదించబడినదినయు మరియు ప్రతివాదులు నెం.లు 9 మరియు10 లు, ప్లాట్ల అమ్మకం కొరకు మూడవ కక్షిదారునితో క్రయ ఒప్పందము చేసుకొనెననియు, వారి మిగతా కేసు.ఆస్తిలోని ఒక భాగానికి సంబంధించి, లే అవుట్ నిబంధనల ప్రకారం, సంబంధిత గ్రామ పంచాయితీ పక్షములో బహుమతి దస్తావేజును అమలు చేసినట్లు గాను, మరియు, నిషేధ ఉత్తర్వు ఆమోదించినట్లయితే

అది వారి ప్రయోజనములను సరిచేయ లేని నష్టము జరుగుననియు, వారు కొనసాగింపుగా వాదించినారు.

5. కక్షిదారులు ప్రవేశపెట్టిన సాక్ష్యాపత్రములను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, క్రింది కోర్టు తమ యధాస్థితి ఉత్తర్వును తొలగించెను మరియు,అన్యాక్రాంతముపై ప్రతివాదులు నెం. 9 మరియు 10లకు *విరుద్ధంగా నిషేధ* ఉత్తర్వు నిచ్చుటను తిరస్కరించెను. దావాలో తాన కక్షిదారులు దావాలో గెల్చినట్లయితే, వారు 1/6వ వాటాను అర్హులౌతారనియు మరియు ప్రతి వాదులు నెం.లు 9 మరియు 10 ల ద్వారా ఈ మధ్య కాలంలో ఆస్తి విక్రయము చేసినట్లైతే, తన కక్షిదారులు డిక్రీ ప్రయోజనాలను అందుకొను స్థితిలో ఉండరనియు, అప్పీలుదారుల,

విద్యావంతులైన న్యాయవాది శ్రీ వేదుల శ్రీనివాస్, పూర్తి ప్రయాసతో నివేదించెను.

6. ఒప్పుకున్న కేసులోని వాస్తవముల నుండి, లాట్ నెం.3లోని ½ ఎకరం భూమికి, ప్రతివాదులు నెం.లు9 మరియు 10 ఏ సంబంధము లేదని స్పష్టమౌతున్నది.2009లో అప్పీలుదారుల కుటుంబ సభ్యులు ద్వారా అన్యాక్రాంతము చేయబడినప్పటికి మరియు అభివృద్ధి ఒప్పందము చేసుకునప్పటికీ, అటువంటి అన్యాక్రాంతముల కనుగుణంగా, 2009 మరియు 2011 మధ్యలో ఆస్తి అభివృద్ధి చేయబడినది మరియు 2011లో లేఅవుట్ ఆమోదము పొందబడినది, వారికి తెల్సిన మంచి కారణముల కొరకు, 2016 వరకు అప్పీలుదారులు కోర్టుకు వెళ్లుటలో

విఫలమైనారు.



ప్రతివాది నెం.9 కొనుగోలు చేసిన ఆస్తులు మరియు ప్రఃతివాది నెం.10తో అభివృద్ధి ఒప్పందం చేసుకున్నా వాటిని మినహాయించినప్పటికి, దావాలో విజయవంతమైన సందర్భంలో, గణనీయమైన ఆస్తులు, దావాదారులు– అప్పీలుదారుల ప్రయోజనము కాపాడుటకు మిగిలే ఉన్నవి. అన్యాక్రాంతము/అభివృద్ధి చేయుట నుండి వారిని నిరోధించినట్లైతే, సదుద్దేశము కొనుగోలుదారు/ అభివృద్ధి చేయువారుగా ఉన్న ప్రతివాది నెం.లు 9 మరియు 10లు, సరి

చేయజాలని నష్టమునకు గురికాగలరు.అందువలన, క్రింది కోర్టు కేసులోని అంశములను, అనుకూలత యొక్క సమతూల్యత మరియు కోలుకోలేని నష్టమును సరిగానే ఆలోచన చేసెను.మరియు అప్పీలుదారుల పక్షములో మధ్యంతర ఉత్తర్వు లిచ్చుటకు తిరస్కరించెను.అందువల్ల, దిగువ కోర్టు ఉత్తర్వులలో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం మాకు కనిపించలేదు.

6. ఆ ప్రకారంగా సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు కొట్టివేయబడినవి.

7. సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు కొట్టివేయబడిన ఫలితంగా, సి.ఎం.ఏ.ఎం.పినెం. లు 512,513 మరియు 514/2016 నిష్ఫలమైనవిగా కొట్టివేయబడినవి.

*శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి.న్యాయమూర్తి*

*జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి.*

తేదీ: 08-09-2016.